76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

రాజధాని వార్తలు పత్రికలో
ప్రకటన కొరకు సంప్రదించండి
వై.రాజశేఖర్
ఫోన్ : 98480 89624
మంగళగిరి, గుంటూరు,
విజయవాడ

# రాజధాని వార్తలు

Voice of Voiceless

దాంపత్య సమస్యల
పరిష్కారానికి
నిపుణులైన చింతలూరు
ఆయుర్వేద డాక్టర్ విశ్వనాథ్ ను
సంప్రదించండి
ఫోన్: 90329 90138

అమరావతి సంపుటి : 4 సంచిక 29, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 22 - ఆదివారం 28 ఏప్రిల్, 2019

వివరాలు2లో...

అగ్నికి ఆహుతైన నాట్రడామ్ చర్చి

వివరాలు3లో...

యూపీఎస్సీలో శ్రీధన్య విజయకేతనం

వివరాలు4లో...

సేవా పరిచర్య

వివరాలు4లో...

మహోన్నత మానవత్వమే క్రైస్తవ్యం

# బాబోయ్ ఎన్నికల డ్యూటీయా ?

**రాజధాని డెస్క్- అమరావతి :** రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణ తర్వాత పోలింగ్ సిబ్బంది ఎన్నికల డ్యూటీ అంటేనే బెంబేలెత్తుతున్నారు. అందుకు కారణం రెండు రోజులపాటు నిద్ర,ఆహారాలకు దూరమవడమే కాక, విపరీతమైన శ్రమకు లోనవడం కూడా కాణంగా ఉంది. ఎన్నికలు మరింత పారదర్శకంగా జరగాలని ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలు బెడిసికొట్టాయి. అందునా రాజకీయనాయకుల ఒత్తిడి తీవ్రంగా ఉండటంతో విధి నిర్వహణ కష్టసాధ్యంగా మారింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గోపాల కృష్ణ ద్వివేది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ అధికారులు అంతగా సహకరించలేకపోయారన్నది స్పష్టమవుతూ వస్తోంది. గతంలో ఎన్నికల అధికారులు (పీవో)లుగా మంచి అనుభవజ్ఞులు ఉండేవారు. ఈసారి ఈవీఎం లకు వీవీపాట్‌లు కూడా అనుసంధానం చేయవలసి రావడంతో కొన్ని చోట్ల అధికారులు గాభరాకు గురయ్యారు. ఇందుకు కారణం సాంకేతిక అంశాలు తెలియకపోవడమే. ఎన్నికల కమిషన్ వీటిని ఎలా ఉపయోగించాలన్న అంశంపై శిక్షణ నివ్వడమే కాకుండా ఏ విషయంలో సందేహాలు ఉన్నా వెంటనే తెలుసుకోమని, 15 రోజులపాటు పీవోలందరికీ అవకాశాన్ని ఇస్తూ దగ్గర్లో కేంద్రాలను ఏర్పాటు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచినా అధికారులు ఈ అవకాశాన్ని అంతగా వినియోగించు కోలేకపోయారు. ఇదివరలో స్థానికంగా




ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులే ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయాలు కల్పించేవారు. అయితే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్న కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఎన్నికల సిబ్బందికి టిఫిన్, భోజన సౌకర్యాలను కూడా కల్పించింది. ఈ ప్రక్రియతో ఉద్యోగులు చాలా ఇబ్బందులకు లోనయ్యారు. సరఫరా చేసిన ఆయా పదార్థాలు బాగోపోవడం, లేటుగా రావడంతో అవస్తల పాలయ్యారు. అంతకుముందులా స్థానిక నాయకులు వేడివేడిగా వడ్డించే భోజనాలు లేకపోవడం ఉదయాన్నే స్నానానికి ఏర్పాట్లు లేకపోవడంతో సిబ్బందిపై ఒత్తిడి మరింత పెరిగింది. ఈనెల 10న ఉదయాన్నే హాజరైన సిబ్బంది పోలింగ్ బూత్‌లకు అవసరమైన పీవో డైరీ, ఓటర్ల జాబితా, ఈవీఎం, వీవీపాట్‌లు, వాటి పేపర్లు, ఇంకు మొదలైనవి తీసుకోవడంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అవి తీసుకొని వారి గమ్యస్థానాలను చేరుకొంటానికే రోజంతా పట్టింది. ఆరోజు రాత్రి వాటిని అమర్చుకొని ఎన్నికల రోజు 11 తారీఖున ఉదయాన్నే ఈవీఎంలకు మాక్ టెస్టు నిర్వహించి సన్నద్ధంగా ఉన్నప్పటికీ, సామాజిక పింఛన్లు, రేషన్ అందుకునే ఓటర్లు బయోమెట్రిక్ మాదిరి ఈవీఎంల బటన్‌లను కూడా గట్టిగా నొక్కి పెట్టడంతో ఈవీఎంలు మొరాయించాయి. సిబ్బంది తమ పైఅధికారులకు సాంకేతిక నిపుణులను పంపాలని కోరినప్పటికీ కేంద్రం నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులంతా ఒకే చోట ఉండిపోవడంతో వారు వచ్చి బాగు చేయడం లేదా కొత్తవాటిని అమర్చడం వంటి వాటికి ఆలస్యం అయ్యింది. దీంతో చాలా చోట్ల ఎన్నికల ప్రక్రియ లేటుగా సాగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వేర్వేరు రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేసుకునే యువత అంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయడం అభినందించదగ్గ విషయం. అర్ధరాత్రి దాటాకకూడా ప్రజలు ఓపికగా, ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు స్లిప్‌తోపాటు గుర్తింపుకార్డును కూడా ఓటర్లు తీసుకు వెళ్లడం వాటిని సిబ్బంది నమోదు చేసుకోవడంతో పాటు ఏడు సెకన్లపాటు ఏ అభ్యర్థికి ఓటు

- మిగతా 3 లో

## విజయం కోసం యజ్ఞాలు, యాగాలు



వైసీపీ నిర్వహించిన మహారుద్ర సహిత చండీ రాజశ్యామల యాగం

**రాజధాని వార్తలు డెస్క్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీయే అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ నిర్విరామంగా ప్రచార కార్యక్రమాలతో హెూరెత్తిస్తూనే, మరోవైపు యజ్ఞ, యాగాదులు కూడా చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ రాజ శ్యామల యాగం నిర్వహించారు. ఆ తర్వాత, జరిగిన ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించారని, ఆయనలాగే తాము

- మిగతా 2 లో

## ఐదేళ్ళ చంద్రబాబు ప్రభుత్వ పాలన

**రాజధాని వార్తలు, అమరావతి :**విభజిత అంధ్ర ప్రాంత ప్రజల జీవితం లో గడిచిన ఐదేళ్లకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ ఐదేళ్ళు ఎన్నికల తరువాత ఒక పార్టీ ప్రభుత్వం రావటం కాదు, 58 సంవత్సరాల సుదీర్ఘ కాలం తరువాత అంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014 జూన్ లో రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసిన రాజధాని నగరం హైదరాబాద్ ను కోల్పోవాల్సి వచ్చింది.

**కొత్త రాజధాని లేదు**
**లోటు బడ్జెట్ తొ ఆర్థిక సమస్యలు**
**ప్రజలలో గొప్ప నగరాన్ని కోల్పోయామన్న ఆవేదన**

భాజాపా రాజ్య భాగస్వామ్యం, సినినటుడు పవన్ కళ్యాణ్ మద్దతు ఉన్నా నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారం లోకి రావడానికి దాదాపు దశాబ్ద

- మిగతా 3 లో




## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా...




NOW OPEN
@
Power Station Center, Rayapudi
Tullur Mandalam, Amaravati
New Capital of Andhra Pradesh

Bakers' Fun®
• CAKES • COOKIES • PIZZAS • BURGERS • SWEETS

For Trendy Cakes Visit Our Store

OUR OTHER OUTLETS

Ashok Nagar, 3rd Lane Main Road, Guntur Ph: 0863-2235185

Krishna Nagar, Jute Mill Road, Opp. Masjid, Guntur Ph: 0863-2255444

5/14, Brodipet, Opp. Annapurna Mess, Guntur Ph: 0863-2230133

Chandramouli Nagar, 6th Lane, Opp. Don Bosco, Ring Road, Guntur Ph: 0863-2251609

6th Lane, Brodipet, Main Road Beside Paramount Studio Near Arundelpet Police Station, Guntur, Ph: 9290087488

రాజధాని వార్తలు కలం

## ఉద్యోగుల వ్యతిరేకి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉద్యోగ వ్యతిరేక విధానాలతోనే ఉంది. స్వర్గీయ ఎన్టీరామారావు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కొద్దిరోజుల్లోనే ఎన్జీవోలు పెద్ద పందికొక్కులు వారి తోలు తీస్తా.. అంటూ వ్యాఖ్యానించారు. మరుసటి రోజు ఈనాడుతో సహా అన్ని పేపర్లలోనూ అదే బ్యానర్ అయ్యింది. దీనిపై మండిపడ్డ ఉద్యోగ సంఘాలు అన్నే ..పెద్ద పందికొక్కు ఆయన తోలు వలుస్తాం.. అంటూ ప్రకటించడం రెండో రోజు బ్యానర్గా వచ్చింది. ప్రభుత్వం ఉద్యోగులను శత్రువులుగా చూడటం అక్కడే మొదలైంది. వాస్తవానికి ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వం దానికంతటికీ అదే విధులను నిర్వహించలేదు. ప్రభుత్వం పనిచేయాలంటే ఉద్యోగులు ఉండాల్సిందే.. గెలిచిన పార్టీ ప్లస్ ఉద్యోగులు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్న విజ్ఞత కొరవడటంతోనే ఈ సమస్య ప్రారంభం అయ్యింది. ఎన్టీరామారావు తర్వాత అధికారం చేపట్టిన చంద్రబాబు ఉద్యోగ వ్యతిరేకతను మరింత ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబు రెండో సారి పదవి చేపట్టినప్పుడు బహిరంగంగా ఉద్యోగులపై మండిపడటం.. తద్వారా ప్రజలకు తాను మంచి పనులు చేస్తున్నా.. ఉద్యోగులే సరిగ్గా పనిచేయడం లేదన్న ఒక ఫీల్ను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో ఆయన కృతకృత్యులయ్యారు. జన్మభూమి పేరుతో కలెక్టర్లను ఊడ్పించడం వంటి పనులు చేయించడంపై అప్పటి ప్రతిపక్షం కాంగ్రెస్ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్యలు ఇదేమి తుగ్లక్ చర్యలంటూ మండిపడుతుండే వారు. ఎంతో చదివి జిల్లా కలెక్టర్గా ఎన్నో బాధ్యతలు నిర్వహించాల్సి ఉండగా, వారితో చీపురు పట్టించడమేమిటని వారు నెత్తీనోరు కొట్టుకునేవారు. మరొక విషయం ఏమంటే ప్రజల వద్దకే పాలన అనేపేరుతో ఏదైనా సమస్యను ప్రజలు తీసుకువస్తే ఆ సమస్య సాధ్యాసాధ్యాలను విచారించకుండా వెంటనే సంబంధిత అధికారిని పిలిచి, ఆయనకు అక్కడే సస్పెన్షన్ ఆర్డర్ను డిక్టేట్ చేసి, అఇచ్చేసేవారు. దీంతో అధికారులు ఒక్కసారే తీవ్ర ఒత్తిడికి లోనై గుండెపోటుకు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో పనుల జాప్యానికి రాజకీయ కారణాలు చూపకుండా ఉద్యోగులను బలిపెడుతున్నారని ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చాయి. దీంతో వరుసగా రెండు సార్లు చంద్రబాబు పదవిని కోల్పోవలసి వచ్చింది. దీంతో 2014లో జరిగిన ఎన్నికల్లో 'నేను మారాను..నన్ను నమ్మండి అని పదేపదే ఉద్యోగులను ఆయన బ్రతిమిలాడుకోవాల్సి వచ్చింది. పోలింగ్ తర్వాతి రోజు రాష్ట్ర ఎన్నికల అధికారి గోపాల కృష్ణ ద్వివేదీని చూపుడు వేలు చూపుతూ తూలనాడటం ఆయన నైజం మారలేదనడానికి తార్కాణం.పీఆర్సీ, డీఏ, పాత పింఛన్ విధానం అమలు విషయంలో కూడా ఇదే ధోరణిని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మంత్రులు, అధికారుల విదేశీ పర్యటనలు, ఏటా దావోస్ పర్యటనలతో దుబారా చేస్తూ, తమను మాత్రం అలక్ష్యం చేస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. తనకు అనుకూలంగా ఉండే అధికారుల కోసం నిబంధనలను సైతం ఉల్లంఘించి, ప్రమోషన్లు కల్పించారు. ఇదంతా ఒక ఎత్తుతయితే ఎన్నికల ప్రకటన వెలువడినప్పటి నుంచి ఎన్నికల రాష్ట్ర ఎన్నికల అధికారి గోపాల కృష్ణ ద్వివేదిని లక్ష్యం చేసుకొన్ని తీవ్రంగా వేధించారు. వాస్తవానికి ఇది ప్రతిపక్షాలు చేస్తాయి.. తమ ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అధికార పక్షం నిబంధనలకు మేర చేదోడుగా ఉంటుంది. అయితే ఈపనిని ప్రతిపక్షం చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా, ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సమీక్షలు నిర్వహించడం అధికారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. దీనిపై సీరియస్గా స్పందించిన ఈసీ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.దీనిపై సమీక్షకు హాజరైన అధికారులకు సీఎస్ ఎల్వీసుబ్రమణ్యం నోటీసులుజారీ చేశారు. దీంతో వారు శాఖాపరమైన చర్యలకు బలికావాల్సి ఉంటుంది. ఏతావాతా చెప్పవచ్చేదేమంటే ఉద్యోగుల బలహీనతల ఆధారంగా వారిని లొంగదీసుకొని ఎన్నికల్లో లాభం పొందాలని ఆయన చేసిన ప్రయత్నాలన్నీ బెడిసి కొట్టడంతో ఆయన నిర్వేర్వానికి గురై ఎన్నికల కమిషన్ను తప్పుపడుతూ, ఉద్యోగ వ్యతిరేక విధాలను కొనసాగిస్తున్నారు. ఉద్యోగులను బలిపెట్టడం ద్వారా లబ్ధి పొందాలన్న చంద్రబాబు వ్యూహం ఈ ఎన్నికల్లో వర్కవుట్ అవుతుందా లేదా అన్న ది మే 23 నాటికి తెలియనుంది.

# అగ్నికి ఆహుతైన నాట్రడామ్ చర్చి

## ఏసుక్రీస్తు ముళ్ల కిరీటం, శిలువ అవశేషం, గోరు





ప్రపంచ క్రైస్తవులు జీర్ణించుకోలేని వార్త ఏమంటే 850 ఏళ్లనాటి ప్యారిస్లోని నాట్రడామ్ కేథడ్రల్ చర్చిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది.ఈ పురాతన చర్చిలోని పైకప్పు, గోపురం నేలకూలాయి. ఈ ప్రమాదంలో చర్చిలోని ఇతర నిర్మాణాలు కూడా పాడయ్యాయి. కేథడ్రల్ చర్చికి తీవ్ర నష్టం వాటిల్లిందని, చర్చిలోని కళాకృతులు, ఇతర విలువైన వస్తువులను కాపాడేందుకు అత్యవసర సేవల సిబ్బంది ప్రయత్నించారని ప్యారిస్ డిప్యూటీ మేయర్ తెలిపారు. ఈ ప్రమాదంలో చర్చి లోపల చెక్కతో తయారుచేసిన వస్తువులు, ఇతర నిర్మాణాలు ధ్వంసమయ్యాయి.850ఏళ్ల చరిత్ర కలిగిన ఈ చర్చిలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఇతర కట్టడాలు, అలంకరణల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో చూద్దాం..

### 'గులాబి రంగు కిటికీలు'

కేథడ్రల్ చర్చిలో మొత్తం 3 రోజ్ విండోస్(గులాబి రంగు కిటికీలు) ఉన్నాయి. ఈ చర్చిలో ప్రధాన ఆకర్షణగా నిలిచే ఈ కిటికీలు 13వ శతాబ్దానికి చెందినవి.వీటిలో చర్చి పశ్చిమ ముఖద్వారం వద్ద ఉన్న కిటికీ.. మూడు కిటికీల్లోకి చిన్నది. దీని నిర్మాణం 1225లో పూర్తయింది. ఇందులో గాజు పలకలను, రాళ్లను అమర్చిన తీరు చాలా ప్రత్యేకం. ఇక దక్షిణాన ఉన్న రోజ్ విండో వ్యాసం 43 అడుగులు ఉంటుంది. ఇందులో మొత్తం 84 ఫలకాలను అమర్చారు. ఈ కిటికీలు ముందులాగ తళతళలాడకపోవచ్చు. అగ్నిప్రమాదంలో ఇవి దెబ్బతిన్నాయి.కానీ, ఈ విండోస్కు ఎలాంటి ప్రమాదం జరిగినట్లు అనిపించడంలేదని కేథడ్రల్ చర్చి అధికార ప్రతినిధి ఆంద్రే ఫినట్ తెలిపారు. కానీ, చర్చి భవనం బలహీనంగా ఉండటంతో ఈ రోజ్ విండోస్కు ఏ ప్రమాదం లేదనికూడా చెప్పలేమని ఆయన అన్నారు.

### రెండు టవర్లు పశ్చిమ ద్వార కిరీటాలు'

'గోథిక్' నిర్మాణ శైలిలోని రెండు టవర్లు కేథడ్రల్ చర్చిలో మరో ఆకర్షణ. ఈ రెండు టవర్లు చర్చికి పశ్చిమ ద్వారానికి కిరీటంలా కనిపిస్తాయి.ఇక్కడకు వచ్చే సందర్శకులు ఈ టవర్ల ముందు కాసేపు గడుపుతారు. ఈ పశ్చిమ ద్వార నిర్మాణం 1200సం.లో ప్రారంభమైంది.మొదటి టవర్ నిర్మించేందుకు 40 ఏళ్లు పట్టింది. 1240లో మొదటి టవర్ పూర్తవ్వగా, ఆ తర్వాత ప్రారంభించిన రెండవ టవర్ నిర్మాణం 1250లో పూర్తయ్యింది.ఈ టవర్ల పొడవు 68 మీటర్లు. ఈ టవర్లపైకి చేరడానికి 387 మెట్లు ఎక్కాలి. టవర్ల పైకి ఎక్కాక, నాలుగు దిక్కులకూ విస్తరించిన ఫ్రాన్స్ నగరాన్ని 'పనోరమిక్ వ్యూ'లో చూడొచ్చు. టవర్ల మీదుండే గంటలు చెక్కుచెదరలేదని అధికారులు తెలిపారు.



### 'వింత ఆకృతులు'

మెట్ల గుండా టవర్ల పైకి చేరి, నగరం నలుదిక్కులనూ ఓసారి కళ్లారా చూడాలనుకునేవారికి దారి మధ్యలో కొన్ని వింత జీవుల ఆకృతులు కనిపిస్తాయి.ఈ వింత జీవుల ఆకృతులు రెండు రకాలు. వీటిని రాతితో నిర్మించారు. ఈ విగ్రహాల ద్వారా వర్షపు నీరు బయటకు వెళ్లే ఏర్పాటు చేశారు.కానీ కాలానుగుణంగా కేథడ్రల్ చర్చిలోని రాతి నిర్మాణాలు దెబ్బతినడంతో, ఈ విగ్రహాల ద్వారా బయటకు వెళ్లే వర్షపు నీటి వల్ల ఇవి మరింత దెబ్బతినకుండా, కొన్ని విగ్రహాల స్థానంలో పీవీసీ పైపులను ఏర్పాటు చేశారు.చర్చి భవనంపైన ఏర్పాటు చేసిన శిల్పం ఇక్కడ చాల ఫేమస్. ఈ శిల్పం, తలకు చేతులు ఆన్చి, చర్చిపై కూర్చుని నగరాన్ని చూస్తున్నట్లు ఉంటుంది. దీన్ని 'స్ట్రిజ్' అని పిలుస్తారు.

### గోథిక్ నిర్మాణ శైలి లోని గోపురం

అగ్నిప్రమాదంలో నేలకూలిన ప్రసిద్ధ చర్చి గోపురం 12వ శతాబ్దంలో నిర్మించారు. ఆ తర్వాత ఈ గోపురానికి చాలా మార్పులు చేశారు. ఫ్రెంచ్ విప్లవ కాలంలో ధ్వంసమైన ఈ గోపురాన్ని 1860లో పునర్నిర్మించారు.''చర్చి గోపురం, పైకప్పు, రాతి నేలమాళిగ ధ్వంసమవ్వడం... ఫ్రెంచ్ గోథిక్ వారసత్వ సంపదకు పూడ్చలేని లోటు. ఫ్రాన్స్ ప్రజలను తల్చుకుంటే మా హృదయం ద్రవిస్తోంది'' అని రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రిటిష్ ఆర్కిటెక్ట్స్ అన్నారు.

### గ్రేట్ ఆర్గాన్

కేథడ్రల్లో ప్రధానంగా మూడు సంగీత వాయిద్యాలు ఉన్నాయి. వాటిల్లో 'గ్రేట్ ఆర్గాన్'ను మొదట 1401లో నిర్మించారు. తర్వాత 18, 19 శతాబ్దాల్లో వీటికి కొన్ని మార్పులు చేశారు.చాలా మార్పులు చేర్పులు చేశాక కూడా, మొదటిసారి నిర్మించినపుడు ఆర్గాన్లో పొందుపరిచిన కొన్ని పైప్లు ఇప్పటికీ ఇందులో ఉన్నాయి. ఈ ఆర్గాన్ భద్రంగానే ఉందని ప్యారిస్ మేయర్ ఫ్రెంచ్ వార్తా ఛానెల్కు వెల్లడించారు. ''ఇది ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందిన వాయిద్యం. ఇది ఒక అద్భుతం దీన్ని వర్ణించడానికి మావద్ద మాటలు లేవు. దీన్ని వాయిస్తున్న ప్రతిసారీ ఓ గొప్ప అనుభూతి కలుగుతుంది. ఇలాంటి ప్రదేశంలో ఈ సంగీత వాయిద్యాన్ని ప్లే చేయడం నాకెంతో గౌరవం'' అని ఈ ఆర్గాన్ వాయిద్యకారులు జోహన్ వెక్సో వివరించారు. అన్నారు.

### 'బెల్స్'



కేథడ్రల్ చర్చిలో మొత్తం 10 బెల్స్ ఉన్నాయి. వీటిలో 'ఎమ్మాన్యుయెల్' అనే గంట బరువు 23



టన్నులు. దీన్ని దక్షిణ టవర్పై 1685లో ఏర్పాటు చేశారు.ఫ్రెంచ్ విప్లవం సమయంలో, ఫిరంగి గుండ్ల కోసం చర్చి ఉత్తర టవర్పై ఉండే గంటలను కరిగించారు.ఆరేళ్లక్రితం 2013లో కేథడ్రల్ చర్చి 850వ వార్షికోత్సవాన్ని జరిపినపుడు, ఉత్తర దిక్కు టవర్పై అసలైన బెల్స్ను పోలిన చిన్నచిన్న బెల్స్ను ఏర్పాటుచేసి, సెయింట్ల పేర్లతో ఈ బెల్స్ను ఆశీర్వదించారు.

### 'చరిత్ర మిగిల్చిన అవశేషాలు'

శిలువ వేసినపుడు ఏసుక్రీస్తు తలపై ఉంచిన ముళ్ల కిరీటం, శిలువ అవశేషం, జీసెస్ గోరు ఇలాంటివాటికి నాట్రడామ్ చర్చిలో భద్రపరిచారు.'అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఇతరులు ఒక మానవహారంగా ఏర్పడి... ముళ్ల కిరీటం, కింగ్ లూయిస్ IX ముళ్ల కిరీటాన్ని ఫ్రాన్స్ తీసుకువచ్చినపుడు ఆయన ధరించినట్లుగా భావిస్తున్న తన అంగవస్త్రం లాంటి వెల కట్టలేని వాటిని కాపాడారు' అని ప్యారిస్ మేయర్ ట్వీట్ చేశారు.కానీ, చర్చి లోపలున్న పెద్ద పెద్ద పెయింటింగ్స్ చాలా బరువుగా ఉండటంతో వాటిని గోడల నుంచి కిందకు దించి, కాపాడటం కష్టంగా మారిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపినట్లు బీబీసీ యూరప్ ప్రతినిధి కెవిన్ కోన్నొలీ అన్నారు.

– ఖాన్

## రాయపూడిలో 'బేకర్స్ ఫన్' ప్రారంభం




**రాజధాని వార్తలు, రాయపూడి :** అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఏర్పాటు జరిగినప్పటి నుంచి రాజధాని ప్రాంతమైన రాయపూడిలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రాయపూడిలో విలాసవంతమైన భవనాలు వెలిశాయి. ఇటీవల రాయపూడిలో 'బేకర్స్ ఫన్'ను కూడా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ వివిధ రకాలు కేక్లు, స్నాక్స్, కూల్ డ్రింక్ అన్ని లభ్యమవుతాయి. రకరకాల డిజైన్తో కూడిన కేక్స్ తయారు చేయడమే కాకుండా, అందరికీ అనువైన ధరలో అందించడం వీరి ప్రత్యేకత. 'బేకర్స్ ఫన్' కు గుంటూరులో కూడా బ్రాంచిలు ఉన్నాయి. రాయపూడిలో బ్రాంచి ఓపెన్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## యజ్ఞాలు, యాగాలు



**(మొదటిపేజీ తరువాయి)**

కూడా యజ్ఞ, యాగాలు నిర్వహిస్తే తమనూ విజయం వరిస్తుందన్న ఆశాభావం కొందరు ఆంధ్రా నేతల్లో పెరిగింది.అందుకే, ఏపీలో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేనల నేతలు ఈ ఎన్నికల్లో తమ పార్టీ గెలవాలని కాంక్షిస్తూ వివిధ రకాల యాగాలు చేపట్టారు.

**జగన్ కోసం 21 నెలలుగా**

2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించాలని కాంక్షిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరిమెండ వరప్రసాద్ రెడ్డి 2017 జూలై 21 నుంచి నిర్విరామంగా శ్రీ మహా రుద్ర సహిత సహస్ర చండీయాగం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా, ప్రస్తుతం గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో 54 మంది పండితులతో శ్రీ మహారుద్ర సహిత చండీ రాజశ్యామల ప్రత్యంగిర యాగం జరిపిస్తున్నారు. ఎన్నికల పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీ సాయంత్రం వరకూ ఆ క్రతువు కొనసాగింది.వైసీపీ అధినేత జగన్ ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకో వాలని ఆకాంక్షిస్తూ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని 2018 అక్టోబర్లో శత చండీయాగం నిర్వహించారు.

**టీడీపీ యాగం**

చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షిస్తూ కృష్ణా నది తీరంలో ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రాజశ్యామల, చండీ యాగాలు నిర్వహించారు. ఈ యాగం పూర్ణాహుతికి చంద్రబాబు దంపతులు కూడా హాజరయ్యారు. విజయవాడలో వంగవీటి రాధా 40 మంది పండితులతో 4 రోజుల పాటు శ్రీయాగం నిర్వహించారు. మండలి విప్ బుద్ధా వెంకన్న చండీయాగం చేశారు. అంతకుముందు మార్చిలో కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలోనూ ఆ పార్టీ నేతలు చండీ యాగం జరిపించారు.విశాఖలో మంత్రి గంటా శ్రీనివాసర రావు కూడా రాజశ్యామల యాగం నిర్వహించారు.

**గెలిచేది ఒక్కరే.. : బాబు గోగినేని**

"పూర్వ కాలంలో రాజు యుద్ధానికి వెళ్ళే ముందు పురోహితులతో రాజ శ్యామల యాగాలు, చండీ యాగాలు, శత్రు సంహార యాగాలు నిర్వహించేవారు. ఇది రెండు వైపులా జరిగేది, కానీ, గెలిచేది ఒక్కరే.. అంటే, ఈ యాగాలు ఎవరికి పనిచేస్తాయి అంటే గెలిచే వారికి మాత్రమే" అని హేతువాది బాబు గోగినేని అన్నారు.'రాజరికం పోయింది, కానీ అప్పటి వెనుకబడిన తనం ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నది. ఎన్నికలకు కూడా యాగాలను ఆశ్రయిస్తున్నారంటే, నామినేషన్లకు ముహూర్తాలపైన ఆధార పడుతున్నారంటే, ప్రచారానికి రాహు కాలం చూసుకుని బయటకు వెళ్తున్నారంటే, ఇలాంటివి చేసే రాజకీయ నాయకులు, అటువంటి వాటిని ప్రోత్సహించే రాజకీయ పార్టీలు ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయో అర్థం చేసుకోవాలన్నారు.'పార్టీ సభ్యులు ఇటువంటివి చేయడమే ఇబ్బందిగా ఉంటే, ఆ పార్టీల నేతలే స్వయంగా వీటిలో పాల్గొనడం ఇంకా శోచనీయఇదిమన్నారు.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రంగురాళ్లు, యజ్ఞాలు,యాగాలు తీసుకొచ్చిన ఘనత ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి రామారావుకే దక్కుతుంది. ఆయన పది చేతివేళ్లకు నవ గ్రహాలకు సంబంధించిన జాతి రత్నాల ఉంగరాలు ధరించేవారు. అంతేకాకుండా భవిష్యత్ను ముందే జ్యోతిష్కులతో అంచనా వేయించి యజ్ఞాలు యాగాలు చేయించేవారు. అప్పట్లో ఆయన శవం మీద కూర్చొని, చీరకట్టుకొని పూజలు చేయించారన్న వార్తను ఎన్కౌంటర్ ఎడిటర్ పింగళి దశరథరామ్ ప్రచురించారు.**

## క్రైస్తవులంటే ఎవరు?

**రాజధాని వార్తలు, మంగళగిరి :** క్రైస్తవులంటే ఎవరు? సామాజికాభివృద్ధిలో, శాస్త్ర విజ్ఞాన దృక్పథాన్ని విస్తృతపర్చడంలో వారి పాత్ర ఏమిటి? అన్న ప్రాముఖ్యమైన అంశాన్ని ఈ సంఘటన వివరిస్తుంది, స్పష్టం చేస్తుంది. మాజీ రాష్ట్రపతి, ప్రసిద్ధ సైంటిస్టు ఏపిజె అబ్దుల్ కలాం అనుభవంలో, తన పుస్తకం వింగ్స్ ఆఫ్ ఫెర్ లో పేర్కొన్న ఒక సంఘటన ప్రత్యేకంగా మీ కోసం.... ఇది క్రైస్తవులంతా గర్వించవలసిన విషయం.

'భారతీయ అంతరిక్ష పరిశోధనలకు పితామహుడైన విక్రమ్ సారాభాయ్ గారు, ఐ.ఎస్.ఆర్.ఓ (భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ) తో కలిసి నేను 8 ఏళ్ళ పనిచెయ్యడం నా అదృష్టంగా భావిస్తాను. ప్రారంభంలో అంటే 1960 దశకంలో ఐ.ఎస్.ఆర్.ఓ స్థాపనకు దేశంలోని ఎన్నో ప్రాంతాలను పరిశీలించి కేరళలోని తుంబ అనే ప్రాంతం అందుకు అత్యంత అనువైనదన్న నిర్ధారణకు సారాభాయ్ వచ్చారు. భూమధ్యరేఖకు చెందిన అయస్కాంత శక్తికి చాలా దగ్గరగా ఉన్న కారణంగా అక్కడి తుంబ అనే ప్రాంతం అన్ని రకాల అంతరిక్ష పరిశోధనలకు అనువైనది ఆయన బృందం నిర్ణయించారు. తుంబ లో కూడా పరిశోధనా సంస్థ కోసం అత్యంత అనువైన స్థలాన్ని వెదికి ఒక స్థలాన్ని వారు నిర్ధారించారు . సారాభాయ్ ఆ స్థలాన్ని ఐ.ఎస్.ఆర్.ఓ కు కేటాయించామని కేరళ పరిపాలనా యంత్రంగాన్ని అడిగితే వాళ్ళు అందుకు పూర్తిగా విముఖత వ్యక్తం చేశారు. ఐ.ఎస్.ఆర్.ఓ అడుగుతున్న స్థలం లో వేలాదిమంది మత్స్యకారులు (అందరూ క్రైస్తవులే) నివసిస్తున్నారని, అక్కడ మేరీ మాగ్డలీన్ చర్చి అని పిలిచే ఒక అత్యంత ప్రాచీనమైన చర్చి కూడా ఉన్నదని, అక్కడే క్రైస్తవుల్లో చాలా పలుకుబడి కలిగిన బిషప్ గారి బంగాళా ఉందని, అవన్నీ కూలగొట్టి ఇస్రో కోసం స్థలాన్ని కేటాయించడం రాజకీయ కారణాల వల్ల అసాధ్యమని, కావాలంటే మరో చోట స్థలాన్నిస్తామని కేరళ ప్రభుత్వం తెలిపింది. అయితే విక్రమ్ సారాభాయ్ మాత్రం ఆ స్థలం మాత్రమే ఇస్రో కు అనువైన స్థలమని పట్టుబట్టారు.

ఆ విషయంలో సహాయం చెయ్యగలిగిన ఏకైక వ్యక్తి అక్కడి బిషప్ పీటర్ బెర్నార్డ్ పెరీరా ఒక్కరేనని, ఆయన్ని సారాభాయ్ కలిస్తే సమస్య పరిష్కారం కావచ్చని కేంద్ర, కేరళ ప్రభుత్వాలు ఏకగ్రీవంగా సూచించాయి. ఒక శనివారం సాయంత్రం సారాభాయ్ వెళ్లి బిషప్ పెరీరా ను కలిసి తన అభ్యర్థనను నివేదించారు. సారాభాయ్ తో నేను మరికొంతమందిమి కూడా వెళ్ళాము. ఆయన అభ్యర్థన విన్న బిషప్ 'విక్రంగారూ, మీరు నా పిల్లలైన వేలాది మంది మత్స్యకారుల ఇండ్లు కావాలంటున్నారు. నా ఇల్లు, నా దేవుని ఇల్లు కూడా కావాలంటున్నారు. అదెలా సాధ్యం?' అనడిగారు. అయితే ఎంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా చిరునవ్వుతో మాట్లాడగల నేర్పు బిషప్ కు ఉంది, సారాభాయ్ కి కూడా ఉంది. 'ఒక పని చెయ్యండి. రేపు ఆదివారం ఉదయం 9 గంటలకు చర్చిలో ఆరాధనకు మీరు, మీ బృందమంతా రండి. ఆలోచన చేద్దాం' అన్నారు బిషప్ పెరీరా. నాటి ఆరాధనలో ప్రసంగం అయిపోయాక బిషప్ పెరీరా సారాభాయ్ ని ముందుకుపిలిచి ఆయన్ని చర్చిలో విశ్వాసులందరికీ పరిచయం చేశారు. ' విక్రమ్ సారాభాయ్ ఒక ప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు. సైన్స్ ఏం చేస్తుంది? మన జీవితాల్లో సౌలభ్యాన్ని కలుగజేస్తుంది. సైన్సు కనుగొన్న విద్యుచ్ఛక్తి వల్ల మనం ఇంత వెలుగును అనుభవిస్తున్నాము. సైన్స్ కనుగొన్న మైక్రోఫోన్ వల్ల నేను ఇంత పెద్ద చర్చిలో మీ అందరికీ స్పష్టంగా వినబడేలా దేవుని మాటలు వినిపించగలుగుతున్నాను. మెడికల్ సైన్స్ ఇచ్చిన జ్ఞానంతో డాక్టర్లు రోగులను బాగుచేస్తున్నారు. సైన్సు తనవంతుగా మానవ జీవితాలను సుఖమయం చేస్తోంది, నేను మీ అందరి కోసం ప్రార్ధన చెయ్యడం ద్వారా మీరంతా సంతోషంగా ఉండేలా నా వంతు కృషి చేస్తున్నాను. ఒక విధంగా, సారాభాయ్, నేను ఇద్దరమూ ఒకే పని చేస్తున్నాము.మానవుడు శరీరంలో, ఆత్మలో కూడా అభివృద్ధి చెంది శాంతిని పొందేందుకు గాను సైన్స్, ఆధ్యాత్మికత ఈ రెండు కూడా దైవాశీర్వాదాల కోసం కృషి చేస్తున్నాయి. మానవాభ్యుదయం కోసం సారాభాయ్ మన ప్రాంతంలో ఒక గొప్ప పరిశోధనా సంస్థ స్థాపించాలనుకొంటున్నారు. అందుకు మన ప్రాంతం, మనందరి ఇండ్లు, మన దేవుని ఇల్లు కూడా అడగడానికొచ్చారు. ప్రియమైన పిల్లలారా, మానవ సంక్షేమం కోసం అవన్నీ మనం సారాభాయ్ కి ఇచ్చేద్దామా? ' అని బిషప్ చర్చిలో విశ్వాసులను ప్రశ్నించారు.

చర్చిలో వాతావరణమంతా ఒక్క సారిగా గంభీరంగా మారిపోయింది. చెవులు చిల్లులు పడతాయేమో అన్నంత నిశ్శబ్దం నెలకొంది. అందరి ముఖాల్లో రంగులు మారిపోయాయి. కొద్ది క్షణాల తర్వాత అంతా ఒక్కసారిగా లేచి నిలబడి చర్చంతా ప్రతిధ్వనించేలా బిగ్గరగా ' ఆమెన్' అన్నారు. 'అంటూ అబ్దుల్ కలాం ఆ సంఘటనను వివరించారు.

ఆనాడు చర్చి ఉన్న చోటే ఐ.ఎస్.ఆర్.ఓ వారి రాకెట్ అసెంబ్లింగ్ యూనిట్ ను స్థాపించగా అది ఈనాటికీ అక్కడే పనిచేస్తూ గణనీయమైన సేవలనందిస్తోంది. భారతీయ అంతరిక్ష పరిశోధనలకు ఐ.ఎస్.ఆర్.ఓ గుండెకాయ అయితే, ఐ.ఎస్.ఆర్.ఓ సంస్థకే గుండెకాయలాంటి స్థలాన్ని కేరళ క్రైస్తవులు తమ ఔదార్యం, విశాల దృక్పథం తో తమ ఇళ్లను, చర్చిని కూడా కూల్చేందుకు అనుమతించి త్యాగపూరితంగా ఆ రోజున ఆనందంగా ఇచ్చారు. ఈ విషయాన్ని సారాభాయ్ చాలాసార్లు తన వ్యాసాలూ, ప్రసంగాల్లో వెల్లడిస్తే, అబ్దుల్ కలాం ఏకంగా తన పుస్తకం లోనే ఈ విషయాన్ని ప్రస్తావించారు. మన గురించి క్రైస్తవేతరులు ఇలా సాక్ష్యం ఇవ్వడం దేవునికి నిజంగా ఎంత మహిమకరం? ఇదీ నిజ క్రైస్తవ మంటే. ఒక్క హైదరాబాద్ లోనే రోడ్ల విస్తరణను అడ్డుకునేందుకు రాత్రికి రాత్రి అసాంఘిక శక్తులు రోడ్లకు అడ్డంగా ఏర్పాటు చేసిన ఎన్నో తాత్కాలిక దేవాలయాల జాబితాను గతంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్వయంగా తయారు చేసి వాటిని వెంటనే కూలగొట్టాలంటూ ప్రభుత్వాన్నిఆదేశించినా ఆ ఆదేశాలు అమలు కాలేదు సరికదా, తామే దేశభక్తులమని పోజులు కొట్టే హిందుత్వ శక్తులు మాత్రం కిరాయి మూకల్ని తెచ్చి ఆందోళనలు జరిపి అప్పటి ప్రభుత్వాన్ని హడల గొట్టాయి. ఫలితంగా రోడ్ల విస్తరణంతా అంతంత మాత్రంగానే ముందుకు సాగింది, ఆ దేవాలయాల్లో పూజలు మాత్రం యధాతథంగా సాగుతున్నాయి. ఇపుడు చెప్పండి, ఎవరు నిజమైన దేశ భక్తులు? దేశాభివృద్ధి కోసం తమ ఇళ్లను, చర్చిని కూడా కూలగొట్టేందుకు ఆస్థలాలను దేశానికిచ్చేందుకు సిద్ధపడ్డ క్రైస్తవులా? రోడ్ల పక్క రాత్రికి రాత్రి విగ్రహాలు పెట్టి వాటినే ఆలయాలుగా మార్చి, దేశాన్ని, అమాయక ప్రజలను కూడా తప్పుదోవపట్టించి మోసం చేస్తున్న వాళ్ళా?

– రెవ.టి.ఏ.ప్రభుకిరణ్

## సెలవుపై ఆర్థికశాఖ కార్యదర్శి ?

**ఆపధర్మ ప్రభుత్వానికి షాక్**

**రాజధాని వార్తలు- అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు జీవోల అంశం మొత్తం కేంద్ర ఎన్నికల సంఘానికి చేరింది. ఎన్నికల సంఘం ఈ 10 లేదా 15 రోజులలోనే చర్యలకు ఉపక్రమించేందుకు కూడా అవకాశం కనిపిస్తోంది. ఇదే జరిగితే ఆర్థిక శాఖ కార్యదర్శి మద్దాడ రవిచంద్ర ఆయనతో బాటు ప్రభుత్వ పెద్దలు కూడా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయినట్లే.! ఇన్నాళ్లూ చంద్రబాబు అండదండలతో అధికారాన్ని అనుభవించిన రవిచంద్రను ఊహించని విధంగా సెలవుపై పంపారు. సెలవుపై బలవంతంగా పంపారా? లేక ప్రభుత్వ వర్గాలలో జరుగుతున్న పరిణామాలను చూసి ఆయనే భయపడి సెలవు పెట్టారా? అనే విషయం స్పష్టం కావాల్సి ఉంది. ఆయన మాత్రం ఈ నెల 22 నుంచి వచ్చే నెల 17 వరకూ సెలవు పెట్టారు. ఇది ప్రభుత్వానికి, చంద్రబాబునాయుడికి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. ఆర్థిక శాఖ కార్యదర్శిగా మద్దాడ రవిచంద్ర నియమితుడైన నాటి నుంచి జరిగిన ఆర్థిక లావాదేవీలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వి సుబ్రహ్మణ్యం కూలంకషంగా పరిశీలించడంతో అసలు బండారం బయటపడింది. దాంతో రవిచంద్రపై వేటు పడింది. ఐదేళ్లలో చంద్రబాబు నాయుడు జైకా, ప్రపంచ బ్యాంకు, హడ్కోలాంటి సంస్థల నుంచి మూడున్నర లక్షల కోట్ల రూపాయల మేరకు రుణాలు తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వ హామీతో ఈ నిధులను రాష్ట్రానికి తెప్పించిన చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిధులను సక్రమంగా ఉద్దేశించిన కార్యక్రమాలకు కాకుండా భారీ ఎత్తున మళ్లింపులు చేసినట్లు తెలుస్తోంది. ఈ నిధులను కేవలం వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పంచిపెట్టడానికి వినియోగించారని ప్రాథమిక విచారణలో తేలింది.

**సీఎస్ ఆధీనంలో కీలక ఫైళ్ళు!**

అన్ని ఫైళ్లను చీఫ్ సెక్రటరీ తన స్వాధీనంలోకి తీసుకున్నారు. శుక్రవారం రవిచంద్రను పిలిపించి వివరణ కోరడంతో ఆయన తెల్లమొహం వేశారని విశ్వసనీయంగా తెలిసింది. తనకు సంబంధం లేదని ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు చేశానని రవిచంద్ర చెప్పారని తెలిసింది. దాంతో చీఫ్ సెక్రటరీ ఎల్ వి సుబ్రహ్మణ్యం మనం ఐఏఎస్లం అయింది రాజకీయ నాయకులు చెప్పినట్లు గుడ్డిగా చేయడానికా అని ప్రశ్నించినట్లు తెలిసింది. అన్ని ఫైళ్లను పేరు పేరునా ఒక్కొక్కటి తెరచి వాటిపై వివరణ కోరడంతో రవిచంద్ర బెంబేలెత్తినట్లు చెబుతున్నారు.హడ్కో నుంచి ఇళ్లు కట్టడానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకుని ఆ నిధులను తమకు కావాల్సిన కాంట్రాక్టర్లకు మళ్లించారు. దీనికి ప్రభుత్వ నిబంధనలు అనుమతించవు. దీనిపై రవిచంద్ర తాను చేసిన కార్యక్రమాలన్నింటికి వివరణ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. దర్యాప్తు సంస్థలు కనుక క్విడ్ ప్రోకో గానీ మరే ఇతర కోణంలోగానీ దర్యాప్తు జరిపితే రవిచంద్రతో బాటు ప్రభుత్వంలో అధికారం చెలాయించిన పెద్దలు అందరూ ఇరుక్కునే అవకాశం కనిపిస్తోంది.

# యూపీఎస్సీలో శ్రీధన్య విజయకేతనం

అట్టడుగువర్గాలు తమను తాము నిరూపించుకునేందుకు ఏకైక సాధనం విద్య ఒక్కటే. దానిద్వారానే అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందాడు. అయితే ఆర్థికంగా, సామాజికంగా బలహీనంగా ఉన్న వర్గాలు ఆ తరహా కష్టాలన్నింటినీ దాటుకుని విజయపతాకం ఎగురవేయడం సామాన్యమైన విషయం కాదు.. కేరళలోని కురిచయ గిరిజన తండాకు చెందిన శ్రీధన్య సురేష్ యూపీఎస్సీ సివిల్ పరీక్షల్లో 410 ర్యాంకు సాధించి రాష్ట్రముఖ్యమంత్రి పినరాయి విజయన్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీల నుంచి ప్రశంసలు పొందింది. ఆమె గురించి ఈ వారం తెలుసుకుందాం..



ఆమె

పేదరికం నుంచి వచ్చిన యువతి తమ కష్టనష్టాలకు ఎదురీది యూపీఎస్సీ విజయకేతనం ఎగురవేయడం దేశ వాసులను అబ్బురపరిచింది. శ్రీధన్య సురేష్ (25) ఆ పరీక్షల్లో 410వ ర్యాంకు సంపాదించి తన సత్తా చాటుకున్నారు. మూడో ప్రయత్నంలో ఆమె ఈ విజయం సాధించారు. వాయనాడ్ (రాహుల్ ప్రస్తుతం ఈస్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నారు) చెందిన ఈమె కేరళాలో గిరిజన తండాలో మొదటిసారిగా కలెక్టర్‌గా ఎంపికైన మహిళగా గుర్తింపు పొందారు. ఆమె ఒక నిరుపేద కుంటుంబంలో పుట్టారు. శ్రీధన్య తండ్రి రోజువారీ కూలీ, స్థానిక మార్కెట్‌లో ఆయన విల్లు, బాణాలు అమ్ముతూ జీవనం సాగిస్తారు. శ్రీధన్యతోపాటు వారికి మరో ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పనికి ఆహారపథకం పనులకు తల్లిదండ్రులు వెళుతూ తమ పిల్లలను చదివించుకుంటున్నారు. ఏమాత్రం సదుపాయాలు లేని గిరిజన ప్రాంతంలో పుట్టి, పేదరికంలో పెరిగిన శ్రీధన్య ఇంతటి బహుమతిని ఇస్తుందనుకోలేదంటూ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని సెయింట్ జోసఫ్ కాలేజీ నుంచి జువాలజీలో డిగ్రీ తీసుకున్న ఆమె కాలికట్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. తదనంతరం కేరళ షెడ్యూల్డు ట్రైబ్ డెవలప్‌మెంట్ శాఖలో క్లర్క్‌గా విధులు నిర్వహించారు. ఆపై వాయినాడ్‌లోని ఆదివాసీ హాస్టల్‌కు వార్డెన్‌గా పనిచేశారు. అక్కడ పనిచేస్తుండగానే వాయనాడ్ కలెక్టర్ శ్రీరామ్ సదాశివరావుతో మాట్లాడే అవకాశం కలిగింది. ఆమె తెలివితేటలను పరిశీలించిన ఆయన సివిల్ సర్వీసు పరీక్షలను రాయడానికి ఆమెకు అవకాశం కల్పించారు. దీంతో ఆమె కోచింగ్ కోసం తిరువనంతపురం చేరుకున్నారు. ముఖాముఖీ ఇంటర్వ్యూ కోసం ఆమె ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. అయితే ఆమె దగ్గర డబ్బులేదు. ఇందుకోసం ఆమె ఫ్రెండ్స్ రూ.40 వేలు పోగేసి ఇచ్చారు. వారి కష్టానికి ప్రతిఫలం ఇచ్చారు శ్రీనిధి. గిరిజన విద్యార్థులకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. కేరళలోనే వెనుకబడిన జిల్లా అయిన వాయినాడ్‌లో గిరిజన జనాభా చాలా ఎక్కువ ఉన్నప్పటికీ ఇంతవరకు గిరిజన ఐఏఎస్ లేరు. శ్రీధన్య అంకితభావం, కష్టపడే తత్వం ఆమె కలలను సాకారం చేసింది. ఆతండా విద్యార్థులకు శ్రీధన్య మార్గదర్శిగా ఉండారనడంలో సందేహం లేదు. ఏప్రిల్ 8న వెలువరించిన ఫలితాల్లో ఆమె పేరు మారుమ్రోగింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పినరాయి విజయన్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆమెను అభినందించారు. గిరిజన విద్యార్థులకు ఆమె స్ఫూర్తిని ఇస్తారనడంలో సందేహంలేదు. శ్రీధన్య సాధించిన విజయానికి రాజధాని వార్తలు అభినందనలు తెలుపుతోంది.

# బాబోయ్ ఎన్నికల డ్యూటీయా ?

(మొదటిపేజీ తరువాయి)

వేశారో చూసుకోవడంతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసి ఉంటే ఆలస్యం జరిగి ఉండేది కాదని రిటైర్డ్ ఐఏఎస్‌లు తెలపడం గమనార్హం. 11వ తేదీన జరిగిన ఓటింగ్ ప్రక్రియ అనంతరం ఈవీఎంలు, వీవీపాట్‌లను సీలు వేసి స్ట్రాంగు అప్పగించడం పెద్ద ప్రహసనంగా మారింది. మరీ ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో రెవెన్యూ సిబ్బంది ఒక్కోపేపరును చదివి తీసుకోవడంతో ప్రక్రియ మందకొడిగా సాగడంతోపాటు, గంటల తరబడి వరుసలో నిలబడిన సిబ్బంది రెండు రోజులుగా సరైన ఆహారం, నిద్ర కరువవడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇంతా చేస్తే ఆర్వోలు కొన్ని చోట్ల సిబ్బందికి అన్ని ఖర్చులూ పోనూ, (టిఫిన్,భోజనాలకు రోజుకు రూ.150) రూ. 700, రూ. 900, మరి కొన్ని చోట్ల రూ. 1400 ఇచ్చారు. అందరికీ ఒకే వేతన వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఇది ఎప్పటికి అమలవుతుందో స్పష్టం కాలేదు. అంతకు ముందు ఎన్నికలకు ఇప్పటి ఎన్నికలకు తేడా ఏమంటే సిబ్బందికి, స్థానికులకు మధ్య లింక్ తెగిపోవడంతో నానా హైరానా పడాల్సి వచ్చింది. దీంతో స్థానిక ఎన్నికల నిర్వహణకు సిబ్బంది ఆసక్తి చూపడం లేదు.

# సెక్యులర్ హోదాను కాపాడుకుందాం ... రన్ ఫర్ జీసెస్ లో ఎమ్మెల్యే ఆర్.కె.



**రాజధాని వార్తలు,మంగళగిరి :** భిన్న సంస్కృతుల సమ్మేళనంగా ప్రపంచ దేశాల మధ్య విరాజిల్లుతున్న భారతదేశంలో అన్ని మతాలను గౌరవించుకుంటూ ముందుకు సాగాలని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళగిరి పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన **రన్ ఫర్ జీసెస్** ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

క్రైస్తవులపై కొన్ని చోట్ల జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. ఈ సభకు పాస్టర్ తిమోతి అధ్యక్షత వహించారు. ఇంకా అసోసియేషన్ ప్రతినిధులు పులి చిన లాజర్, కె.చిన భూషణం, ఏవిఎస్ మణి, బేతు వివేక్, ఆర్ వై దాస్, ఎస్.మోజస్, ఫాదర్ చిన్నప్ప,కౌన్సిలర్ కె.స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు. అల్పాహారం తదితర ఏర్పాట్లు సాగర్ బోర్ వెల్స్ అధినేత మల్లవరపు రమేష్ బాబు చేశారు. సీనియర్ జర్నలిస్టు కె.రూఫస్ వందన సమర్పణ చేశారు.

# ఐదేళ్ళ చంద్రబాబు ప్రభుత్వ పాలన

(మొదటిపేజీ తరువాయి)

కాలం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనుభవం, సైబరాబాద్ నిర్మాణం, ప్రజల దృష్టిలో వుండటం కూడ ఒక ప్రధాన కారణం. అనుభవం- ప్రజల నమ్మకం ఏ మేరకు సఫలీకృతం అయ్యాయో విహంగ- వీక్షణంలో సమీక్షించడమే ఈ చిన్న ప్రయత్నం.

| విజయాలు | వైఫల్యాలు |
|---|---|
| ● అమరావతి రాజధాని ఎంపిక | – రాజధాని స్వరూపంలో విమర్శలకు సంతృప్తికరమైన వివరణలు ఇవ్వలేకపోవడం |
| ● రైతుల నుంచి 33 వేల ఎకరాల విలువైన భూములను భూ సమీకరణ ద్వారా సేకరించడం చారిత్రాత్మక విజయం | – రైతుల ప్లాట్లకు– ముఖ్యంగా వ్యవసాయ కూలీ లకు సముచిత న్యాయం జరగలేదని విమర్శలు |
| ● రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం నిర్మాణం పై నిరంతర పర్యేవేక్షణ, పట్టిసిమతో నదుల అనుసంధానానికి నాంది పట్టిసిమతో కృష్ణా డెల్టాకు సకాలంలో నీళ్ళు రైతులకు ప్రయోజనం, ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ | – ఇరిగేషన్ ప్రాజెక్టులలో అవినీతి ఆరోపణలు |
| ● రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి భారి ప్రయత్నాలు – కొన్ని ఘన | – ప్రభుత్వం విఫలమైందనే విమర్శలకు సరైన సమాధానం ఇవ్వలేకపోవడం |
| ● ఐటి రంగ విస్తరణపై ప్రయత్నాలు | – వేగంగా జరగట్లేదని ఆరోపణ |
| ● సాంకేతికత సహాయంతో సక్రమంగా రేషన్, ఫించనుల పంపిణి | – సమయపాలన, డాష్ బోర్డుల వంటి సాంకేతిక ప్రయోజనాలపై అవగాహన కల్పించలేకపోవడం |
| ● విభజన చట్టం అమలుపై ప్రత్యేక శ్రద్ధ కొన్ని ప్రతిష్టాత్మకమైన సంస్థల సాధన | – రాష్ట్ర ప్రభుత్వ సహకారంలో లోపాలపై ఆరోపణలు |
| ● విభజన చట్టం అమలులో వైఫల్యాలు, ప్రత్యేకహోదాపై కేంద్రం నుండి వైదొలగి కేంద్ర ప్రభుత్వం పై పోరు | – అన్ని రాజకీయ పక్షాలను కలుపుకోలేకపోవడం |
| ● రైతులు వ్యవసాయ అభివృద్ధికి ప్రాముఖ్యం, రైతుల ప్రయోజనానికి ప్రత్యేక పథకాలు | – గిట్టు భాటు ధర లేదని విమర్శ, ఓట్ల కోసమే తాయిలాలు |
| ● యువజనులకు నిరుద్యోగ భృతి | – యువజన విధానం రూపొందించడంలో తీవ్ర జాప్యం. యువత లో ఆత్మ విశ్వాసం ఉత్సాహం కల్పించ లేకపోవడం |
| ● మహిళలకు పలు ప్రోత్సాహకాలు | – డ్వాక్రా రుణమాఫీల వైఫల్యం |
| ● వివిధ వృత్తులకు ప్రోత్సాహకం | – ఎన్నికల కోసమని విమర్శలు |
| ● అభివృద్ధి- సంశయంపై సమదృష్టి | – సమస్య పథకాల అమలులో జన్మభూమి సంఘాల అవినీతిపై ఆరోపణలు |
| ● ప్రజా ప్రతి నిధులను ప్రభుత్వ పధకాల అమలులో భాగస్వామ్యం చేసే ప్రయత్నం | – ఘోర వైఫల్యం శాసన సభ్యులపై తీవ్ర స్థాయిలో అవినీతి ఆరోపణలు |
| ● ప్రభుత్వ యంత్రాంగంలో వేగం పెంచే ప్రయత్నం | – ఉద్యోగుల సహకారం లేకపోవడం, ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిపై తీవ్ర ఆరోపణలు |
| ● తెలుగు భాష అభివృద్ధి పై దృష్టి ప్రాదికారిక సంస్థ ఏర్పాటు | – కంటితుడుపేనని విమర్శ, తెలుగు వాగ్గేయకారుడు త్యాగరాజు 250 వ జయంతిని పట్టించుకోలేదని విమర్శ |
| ● తెలుగు సంప్రదాయం – సంస్కృతి వికాసం పై చర్యలు | – ఏ మాత్రం సంతృప్తిగా లేవని విమర్శలు |
| ● ప్రభుత్వపని తీరు పై క్షేత్ర స్థాయిలో అభిప్రాయం సేకరించే ప్రయత్నం | – విఫలయత్నం |


# రాజధాని క్లాసిఫైడ్స్

## హోటల్స్

విజయవాడ
నోవోటెల్
ఫోన్ : 0866 6688999

విజయవాడ
గేట్ వే
ఫోన్ : 0866 6644444

విజయవాడ
సదరన్ గ్రాండ్
ఫోన్ : 0866 6677777

మల్కాపురం
స్వాగత్ మెస్ – ప్యూర్ వెజిటేరియన్
ఫోన్ : 90329 58580

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

## ఇతరములు

విజయవాడ బెంజ్ సర్కిల్
మీటింగ్ హాల్
ఫోన్ : 76809 94755

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ : 9440307123

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెలగపూడి
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

## రెంటల్స్

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

విజయవాడ
విజయవాడ బెంజ్ సెంటర్ దగ్గరలో పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 76809 94755

## హస్పటల్స్

విజయవాడ
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్:0866-2475087

## షాప్స్

తుళ్ళూరు
రేమాండ్స్ టైలర్స్
ఫోన్ : 9492470426

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

## అమరావతి

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444


# ప్రపంచ మేధావి బాబా సాహేబ్ అంబేద్కర్



**రాజధాని వార్తలు, గుంటూరు :** భారత దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా భారత రాజ్యాంగంను రచించిన ప్రపంచ మేధావి బాబా సాహేబ్ అంబేద్కర్ అని వడియరాజ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు అన్నారు. గుంటూరు లో ఉన్న వడియరాజ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యాలయ ంలో బాబా సాహేబ్ అంబేద్కర్ 128వ జయంతి వేడుకల్లో పాల్గోని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వడియారాజ్ ఉద్యోగుల మహిళా న్యాయవాది ఉప్పు దుర్గ భవాని మాట్లాడుతూ కుల రహిత సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన మహనుభావుడని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా మనమంతా కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు బాబా సాహేబ్ అంబేద్కర్ అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు ప్రజలు కృషిచేయాలని,,సామాజిక సేవే లక్షంగా నేటి యువత ముందుకెళ్లాలని అన్నారు జర్నలిస్ట్ మన్నెంవీరాస్వామి మాట్లాడుతూ. .అంబేద్కర్ జీవితంలోని ప్రతి అంశం నేటి తరానికి అదర్శం అని చెప్పారు రాజకీయాలలో మహిళలు భాగస్వాములు కావాలని, అప్పుడే నవ సమాజం నిర్మితమవుతుందని ఆయన బలంగా విశ్వసించారని అన్నారు .ఓటుహక్కుద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని భావించిన గొప్ప సంఘసంస్కర్త అంబేద్కర్ అని కోనియాడారు. ఈకార్యక్రమంలో వడియరాజ్ రాష్ట్ర ఉద్యోగుల ప్రదాన కార్యదర్శి శ్రీనివాసురావు. జర్నలిస్ట్ మన్నెం వీరాస్వామి ..మహంకాళీ శ్రీనివాస్ రావు. రాష్ట్ర నాయకులు జయశంకర్, విద్యార్ధులు ఉప్పు తిరుమలేష్, రాంబాబు పాల్గోన్నారు



## కదిలింది.. కరుణ రథం

**రాజధాని వార్తలు, రాయపూడి : రాయపూడిలో ఆర్సీఎమ్ చర్చి వారి ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సిలువను మోస్తున్న ఏసుక్రీస్తు వేషధారి, హాజరైన భక్తులు**


V Media House- VIjayawada

- Press Briefs
- Video Interviews
- Consulting
- Advertisements

Ph : 76809 94755


# కొనసాగుతున్న ప్రజాస్వామ్య పండుగ



**రాజధాని వార్తలు, అమరావతి :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పండుగ భారత్‌లో కొనసాగుతోంది.29 రాష్ట్రాలు 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రపంచ చరిత్రలో అతిపెద్ద ఎన్నికలు ఇవే. ఏప్రిల్ 11 నుంచి మే 19 మధ్య ఆరు వారాలపాటు ఏడుదశల్లో ఎన్నికలు జరుగుతాయి. 130 కోట్లమంది జనాభాలో 90 కోట్లమంది లోక్‌సభ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అందులో 43 కోట్ల 20 లక్షల మంది మహిళలకు ఓటు హక్కు ఉంది.18, 19 ఏళ్ల వయసున్న ఓటర్ల సంఖ్య 1కోటి 50 లక్షల మంది ఉన్నారు.కొత్త ఓటర్ల సంఖ్య 8 కోట్ల 30 లక్షల మంది, 38,000 మంది ట్రాన్స్ జెండర్స్ ఓటు వేయబోతున్నారు.ఏప్రిల్ 11 నుంచీ మే 19 వరకూ 7 దశల్లో ఎన్నికలు పూర్తయ్యేందుకు 38 రోజులు పట్టనుంది.10 లక్షల పోలింగ్‌బూత్‌ల నిర్వహణ కోసం 1 కోటి మంది ఎన్నికల అధికారులు పనిచేస్తున్నారు. ఇది స్వీడన్ జనాభాతో సమానం. 543 ప్లస్ రెండు స్థానాలకోసం దేశవ్యాప్తంగా 460 రాజకీయ పార్టీలకు చెందిన 8,500 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. 2016లో అమెరికా ఎన్నికలకు 6.5 బిలియన్ డాలర్లు (44,955 కోట్లు) ఖర్చుకాగా, భారత్ ఎన్నికలకు అంతకంటే ఎక్కువే అవుతుందని అంచనా.. ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకమైన పాత్ర ఉన్న ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకుంటున్నారు.దేశవ్యాప్తంగా 10లక్షల 35 వేల పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారు.ఏ ఓటరైనా వారికి 2 కిలోమీటర్లలోపే పోలింగ్ బూత్ ఉండేలా చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో వాడుతున్న ఈవీఎంల సంఖ్య 39లక్షల 60వేలు.ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ మెషిన్స్ (VVPATS) మొత్తం 17లక్షలు. మే 23న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.

ప్రపంచంలోనే అతి ఎత్తైన పోలింగ్ స్టేషన్ హిమాచల్ ప్రదేశ్‌లోని తాషిగాంగ్‌లో ఏర్పాటవుతోంది. అది 15,256 అడుగుల ఎత్తులో ఉంది. దేశంలో రిజిస్టరైన రాజకీయ పార్టీల సంఖ్య 2,293. 543 స్థానాలకు పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన అభ్యర్థుల సంఖ్య 8,000. ఇప్పటివరకూ ఈసీ పట్టుకున్న డబ్బు, మద్యం, డ్రగ్స్ విలువ రూ.1,460,00, 00,000.రెండోసారి అధికారం చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం ఆయన ఈసారి ' మై బీ చౌకీదార్ 'నినాదంతో ప్రజల్లోకి వెళ్లారు. ఎన్డీయే ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారాన్ని చేపట్టే లక్ష్యంతో కాంగ్రెస్ ఈసారి కనీస ఆదాయ పథకంతో ప్రజల్లోకి వెళ్లింది. పోటీ ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్యే సాగుతోంది.

# మహోన్నత మానవత్వమే క్రైస్తవ్యం




## పర్యావరణ కోసం..


దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘం మోడరేటర్ థామస్ కే ఊమెన్



దేవుడు మనకు అందం, ఆరోగ్యం, ఆహ్లాదకరమైన ప్రకృతిని ఇచ్చాడు. దానిని పరిరక్షించుకోవడం మన విధి. స్వార్థం కోసం దానిని నాశనం చేయడం పాపం.. భావితరాలకు కాలుష్యంలేని పర్యావరణాన్ని అందించడం మన బాధ్యత. అందుకే ఈ తపస్సుకాలాన్ని హరిత కాలంగా ప్రకటించాలని దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘం మోడరేటర్ థామస్ కే ఊమెన్ పిలుపు నిచ్చి,ఆమేరకు చర్చి కార్యకలాపాలను కొనసాగించారు.

క్రైస్తవులు శుభ శుక్రవారానికి ముందు 40 రోజులు పరిశుద్ధ దినాలుగా పరిగణించి, వాటిని భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. మతాధికారులు ఈ నలభైరోజులను ఉపవాస దినాలుగా పేర్కొంటారు. దక్షిణ ఇండియా క్రైస్తవ (సీఎస్ఐ) సంఘం ఈ పరిశుద్ధ దినాలను ప్లాస్టిక్ రహిత దినాలుగా పాటించాలని మోడరేటర్ బిషప్ థామస్ కే ఊమెన్ పిలుపు నిచ్చారు. మార్చి 6 నుంచి ప్రారంభమైన ఈ పరిశుద్ధ దినాల్లో ఏ విధమైన ప్లాస్టిక్‌ను వాడరాదని, తద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించాలని సంఘం నిర్ణయించింది. ఇందుకోసం గ్రీన్ కన్‌ఫెషన్ పేరుతో అన్ని డయోసిస్‌లు, పారిష్‌లకుఒక సర్క్యులర్ జారీ చేసింది. పర్యావరణం కాలుష్యానికి సమస్త జీవజాలం పెనుముప్పును ఎదుర్కొంటుండగా, దాన్నుంచి తప్పించుకునేందుకు హరిత ప్రకటన చేయాల్సిందిగా సీఎస్ఐ తన సంఘాలకు ఆదేశించింది. పర్యావరణానికి ముప్పుకలిగించడం, జీవరాశులకు భద్రతలేకుండా చేయడాన్ని దేవునికి వ్యతిరేక మైన చర్యలని, ఆపాపాన్ని ఒప్పుకొని ప్రజలంతా సుఖసంతోషాలతో గడిపే విధంగా ఈ 40 రోజులు ప్రార్థనలు జరిపి ప్రజలకు పర్యావరణపై అవగాహనన కలిగించారు. క్రైస్తవులుగా ప్లాస్టిక్ విపత్తును గుర్తించి పర్యావరణ పాపం నుంచి విముక్తి పొందాలని సీఎస్ఐ మోడరేటర్ థామస్ కే ఊమెన్ ఉద్భోదించారు. బాధ్యతారాహిత్యం, స్పందనారాహిత్యం వంటి మొండి విధానాలు దేవుని సృష్టికి విరుద్ధమైనవని వీటిని పాపాలుగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ 40 పవిత్ర రోజుల్లో (ప్రకృతికి) దేవునికి విరుద్ధమైన తమ పాపాలను ఒప్పుకోలుగు 10 దినాలను వినియోగించాలని ఆయన కోరారు. ప్రతి ఏడాది ప్రపంచంలో 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్తత్తి అవుతున్నాయని, ఇది ప్రజలకు సౌకర్యంగా, చౌకగా అందుబాటులోకి వస్తున్నప్పటికీ వీటన్నింటిని ఒకసారి మాత్రమే వాడి పడవేసే వస్తువులుగా ఉండటంతో భూమిలో చేరి వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీస్తుందన్నారు. అంతేకాకుండా భూమిలో ఇవి నిక్షిప్తమవడానికి 2000 ఏళ్లు పడుతుందన్నారు.

సీఎస్ఐ సంస్థలోని పర్యావరణ శాఖలోని వృక్షశాస్త్ర నిపుణుడు మాథ్యూ కోషి పునక్కడు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయడం ద్వారా గాలిలో విషపూరిత రసాయినాలు వెలువడతాయన్నారు. ఆ గాలిని పీల్చడం ద్వారా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయని, దీనితోపాటు కేన్సర్ కూడా వస్తుందన్నారు. భూమిలో ప్లాస్టిక్ కలవడం వల్ల సారవంతమైన భూములు నిస్సారంగా మారడంతోపాటు భూగర్భ జలాలు కాలుష్యం పాలవుతాయని హెచ్చరించారు.

క్రైస్తవ్యానికి పునాది మహోన్నత మానవత్వమే.. దానిలో భాగమే షేరింగ్, కేరింగ్, లవింగ్‌గా చెప్పకోవచ్చు. కుల,మత, బీద,ధనికులకు అతీతంగా క్రైస్తవ సంఘాలు సేవాకార్యక్రమాలను నిర్వహిస్తాయి. అందుకు ఉదాహరణగా ప్రతి చోటా వారు నిర్మించే బడి,గుడి,వైద్య సేవలను గుర్తు చేసుకోవచ్చు. అయితే ప్రపంచవ్యాప్తంగా పెచ్చరిల్లిన హింసావాదం, అసమానతలు, యుద్ధకాంక్ష ప్రజలను భీతావహులుగానూ, కాందిశీకులుగాను మార్చుతోంది. ఈ పరిస్థితులను తప్పించి, శాంతి,సౌభ్రాతృత్వాలను విస్తరించడానికి క్రైస్తవ కేథలిక్ గురువు పోప్ ప్రాన్సిస్ చేపట్టిన చర్యలు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయనడంలో సందేహం లేదు.. ప్రపంచ క్రైస్తవులంతా కరుణామూర్తి క్రీస్తు పునరుద్ధాన (ఈస్టర్) పండుగను నిర్వహించుకుంటున్న వేళ ఆ విశేషాలను తెలుసుకుందాం..

మనకున్నదానిలో లేనివారితో పంచుకోవడం షేరింగ్, వ్యాధిబాధల్లో ఇతరులకు సహాయం చేయడం కేరింగ్.. కులాలకు మతాలకు అతీతంగా ఒకరినొకరు గౌరవించుకోవడం లవింగ్ ఇదే క్రీస్తు తత్వం.

## శాంతి కోసం


పోప్ ప్రాన్సిస్, సున్నీ ముస్లిం ఇమామ్‌ను ముద్దాడుతున్న దృశ్యం


శాంతి చర్చలు జరిపి సంతకాలు చేసిన పుస్తకాలను మార్చుకుంటున్న దృశ్యం


దక్షిణ సూడాన్ అధికార, ప్రతిపక్ష పార్టీల వారి పాదాలను ముద్దాడుతున్న పోప్ ప్రాన్సిస్

తపస్సుకాలం మరో వారంలో ముగుస్తుందనగా ఇంతవరకు ఏ పోప్ చేయనటువంటి మహత్కార్యాన్ని పోప్ ఫ్రాన్సిస్ చేశారు. తనను తాను పూర్తిగా తగ్గించుకున్న పోప్ దక్షిణ సూడాన్ ప్రజలకు శాంతిని అందించాలంటూ ఆదేశ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుల పాదాలను ముద్దాడారు. ఆదేశంలో రాజకీయ అస్థిరత్వంతో తిరుగుబాటు జరుగుతూ అనేక మంది బలవుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏప్రిల్ 11న వాటికన్ సిటీలో ఆయన రిట్రీట్ ఏర్పాటు చేసి, అధికార, ప్రతిపక్ష నేతలకు మధ్య శాంతి ఒప్పందం కుదరాలని ఆకాంక్షిస్తూ ఆయన మోకాళ్లపై వంగి వరుసగా వారి బూట్లను ముద్దాడారు. శుభ శుక్రవారం ముందు రోజైన అతిపవిత్ర వారంలోని గురువారం ఏసు ప్రభువు తన శిష్యుల పాదాలను కడిగిన గుర్తుగా ఏటా పోప్ ఖైదీల కాళ్లు కడుగుతారు. అయితే ఇంతవరక ఎన్నడూ రాజకీయ నాయకులకు ఇలాంటి కార్యక్రమాన్ని ఏ పోప్ చేయలేదు.“ శాంతి కోసం నా హృదయం పరితపిస్తోంది, ప్రజలు శాంతియుత వాతావరణంలో ఉండాలన్నదే నా ఆకాంక్ష..ఇప్పటికైనా ఆయా నాయకులు శాంతి ఒప్పందాన్ని చేసుకొని దేశాన్ని పున:నిర్మిస్తారని నమ్ముతాను” అని పోప్ వారినుద్దేశించి అన్నారు.

దేశాధ్యక్షుడు సల్వా కీర్, ప్రతిపక్ష నేత రీక్ మాచర్‌లే ఆదేశంలో అశాంతి నెలకొనడానికి కారణం. సూడన్ నుంచి 2011లో దక్షిణ సూడాన్ స్వాతంత్ర్యం సాధించింది. అయితే 2013 నుంచి ఆదేశంలో అంతర్యుద్ధం జరుగుతోంది. ఇందులో సుమారు 4 లక్షల మంది మృతి చెందగా, లక్షలాదిమంది కాందిశీకులుగా మారారు. చిన్నారులు ఆకలితో అలమటిస్తుండగా, మహిళలు అభద్రతలో ఉన్నారు.

సూడాన్ అధ్యక్షుడు ఒమర్ అల్ బషీర్ మూడు దశాబ్దాల సైనిక పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారు.సూడాన్ రాజధాని కార్టోమ్‌లో సెప్టెంబర్‌లో జరగాల్సిన శాంతి ఒప్పందం సూడన్ నాయకుల మధ్య విభేదాలతో వాయిదా పడుతూ వస్తోంది. అధికార, విపక్షాలకు మధ్య మే 12న శాకి శాంతి ఒప్పందం జరగనుండగా త్వరలో దేశంలో శాంతి భద్రతలు మెరుగవుతాయన్న ఆకాంక్షను దక్షిణ సూడాన్ ప్రతిపక్ష నాయకుడు మాచర్ వ్యక్తం చేస్తూ, ఇందుకోసం రోమ్‌లోని చర్చి ఆఫ్ శాంతా మారియాలో సాయంకాల ప్రార్థనలకు హాజరవుతానన్నారు. దక్షిణ సూడాన్ వైస్ ప్రెసిడెంట్ రిబెక్కా న్యాండెగ్ గరంగ్ మాట్లాడుతూ పోప్ చర్యలు నన్ను తీవ్రంగా కదిలించాయని, కన్నీళ్లు ఉబికాయని ఆమె తెలిపారు.

యుద్ధం, అంతర్యుద్ధం కారణంగా అన్నీ కోల్పోయినన వారిని గుర్తుకు తెచ్చుకొండి, దయచేసి శాంతి ఒప్పందానికి రండి..శాంతిలో నిలిచి ఉండమని హృదయపూర్వకంగా మిమ్ములను వేడుకొంటున్నా.. అంటూ పోప్ ఫ్రాన్సిస్ (82) దక్షిణ సూడాన్ అధ్యక్షుడు సల్వా కీర్‌ను ప్రతిపక్ష నాయకుడు రీక్ మాచర్‌ను వేడుకుంటూ పాదాలను ముద్దు పెట్టుకున్నారు. కాళ్ల నొప్పులతో బాధపడే పోప్‌ను పైకిలేపడానికి ఆయన అంతరంగికుడు సహాయం చేశారు.

ప్రపంచవ్యాప్త కేథలిక్ క్రైస్తవులకు అధిపతి పోప్ ఫ్రాన్సిస్ ఈ ఏడాది ఫిబ్రవరిలో సున్నీ ముస్లింలకు అధిపతి అయిన షేక్ అహ్మద్ అల్ తయ్యబ్‌ను అబుదబిలో కలుసుకుని స్నేహ హస్తాన్ని అందించారు. మధ్య ఆసియా దేశాలైన సిరియా, ఎమెన్,ఇరాక్,లిబియాల్లో యుద్ధాన్ని రూపుమాపాలని ఇరు ప్రముఖులు నిర్ణయించారు. వివిధ మతాల మధ్య జాతులు, వర్గాల మధ్య ఐక్యత అవసరమన్నారు. యుద్ధ బాధితులు, హింస,అన్యాయం,శత్రుత్వం, పగ, ద్వేషాలను రూపుమాపేందుకు కృషి చేయాలని ఇరువురు మతాధికారులు అంగీకారానికి వచ్చారు. మతాలు ఎప్పుడూ మారణకాండకు అనుమతించబోవని, రక్తం చిందించడానికి అవి పూర్తి వ్యతిరేకమన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ముద్దు పెట్టుకొని శాంతి స్థాపనకు కృషి చేస్తామన్నారు.

- బోస్

# సేవా పరిచర్య

## వెల్లూర్ క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్...






భారతీయ వైద్య రంగంలో ఎనలేని సేవలు అందిస్తూ మిషనరీ సేవకు వన్నె తెచ్చిన ఐడా ఆశయం దేవాది దేవుడైన, పరమ వైద్యుడైన క్రీస్తుకే మహిమ ప్రభావములు కలుగును గాక.



ప్రపంచస్థాయి వైద్యసేవలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది వెల్లూర్ క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ). డాక్టర్. ఐడా.ఎస్.స్కడ్డర్ గారిచే తమిళనాడులోని వెల్లూర్ ప్రాంతంలో క్రీ.శ.1900లో ఈ సంస్థ నెలకొల్పబడింది, 119 సంవత్సరాలు గడుస్తున్నా, ఎన్నో ప్రతిష్టాత్మకమైన కీర్తి ప్రతిష్టలు మరెన్నో గౌరవ పతాకాలను పొందుతూ.. ప్రజాభిమానాన్ని సొంతం చేసుకుంటున్న సంస్థ సీఎంసీ.

1870లో జన్మించిన డా.ఐడా.ఎస్.స్కడ్డర్, బ్రిటిష్ ఇండియాలోని తమిళనాడు ప్రెసిడెన్సీలో భాగమైన త్రివేంద్రంలో జన్మించారు. ఐడా తల్లిదండ్రులు అమెరికా రిఫర్మేషన్ చర్చ్ రెండవ తరం మిషనరీ సువార్తికులు. మిషనరీ సేవ పరిచర్య నిమిత్తం ఇండియా వచ్చి తమిళనాడులో సువార్త సేవ పరిచర్య సేవలు అందించేవారు. ఐడా తండ్రి జాన్ స్కదర్ వృత్తి రీత్యా వైద్యుడు.

ఐడా 24 సంవత్సరాల ప్రాయంలో జరిగిన ఒక సంఘటన భారతీయ వైద్య చరిత్రనే మార్చేసింది.ఒక రోజు ఐడా తల్లిదండ్రులతో నిద్రిస్తున్న వేళా ఒక వ్యక్తి పరుగెత్తుకుంటూ వచ్చి ఇంటి ద్వారమునొద్ద బిగ్గరగా ఐడాని పిలుస్తూ “తన భార్య పురిటినొప్పులతో తీవ్ర వేదనతో ఉందని వచ్చి చూడాల్సిందిగా కోరాడు. కానీ అప్పటికి ఐడాకి వైద్యం ఏమి తెలియదు. దీంతో ఐడా తన తండ్రి జాన్ వైపు చూడగా జాన్ “నేను వైద్యుడిని నేను వచ్చి సహాయం చేస్తాను అని ఆ వ్యక్తి తో చెప్పాడు “ కానీ అప్పటి హిందూ సమాజంలోని మూఢచారాల ప్రకారం ఒక స్త్రీకి పురుషుడు వైద్యం చేయడం అంగీకారం కాదు గనుక ఆ యువకుడు ఆ సహాయాన్ని తిరస్కరించి వెళ్ళిపోయాడు. అదే రోజు మరో ఇద్దరు వ్యక్తులు అదే కారణం తో వచ్చి జాన్ సహాయాన్ని తిరస్కరించి వెళ్లిపోగా... ఆ రోజు మూడు మరణాలు సంభవించాయి.

ఇది చూసి చలించిపోయిన ఐడా తాను కూడా వైద్యురాలు అయితే అందరికి సేవ చేయొచ్చు అనే ఉద్దేశ్యంతో అమెరికాలోని పెన్సిల్వేనియాలో ఉమెన్స్ వైద్య కళాశాలలో 1895 లో చేరి, 1899 లో మొదటి తరగతి వైద్యవిద్య పట్టా అందుకుని వెంటనే భారత్ ప్రయాణమయ్యారు. 1900 లో తమిళనాడులో ఒక పడకతో చిన్న వైద్యశాలను ప్రారంభించిన ఐడా, అనారోగ్యుల తాకిడి మేరకు 1902 లో దాన్ని 40 పడకల ఆసుపత్రిగా మార్చారు. ఆసుపత్రి నెలకొల్పడానికి ఆర్థిక సహాయాన్ని అందించిన న్యూయార్క్ దాత, మిషనరీ యొక్క భార్య పేరుతో “మేరీ తాబేర్ షెల్ మెమోరియల్ వైద్యశాల”ను ప్రారంభించారు. 1903 లో స్థానిక యువతులకు కాంపౌండర్లుగా శిక్షణ ఇచ్చి తీవ్ర పేదరికం, అనారోగ్యంతో ఉన్న స్త్రీలకు వైద్య సేవలను అందించారు. చిన్న మొబైల్ డిస్పెన్సరీలతో వెల్లూర్ పరిసరి ప్రాంతాల్లో వారికి ఐడా వైద్య సేవలు అందించేవారు. 1909 లో వైద్యశాలలో నర్సింగ్ ట్రైనింగ్ ప్రారంభించిన ఐడా, 1918 లో “యూనియన్ మిషన్ మెడికల్ స్కూల్” నెలకొల్పి యువతులకు ఫిజిషియన్ కోర్స్ అందించారు.

1938 లో బ్రిటిష్ ప్రభుత్వం “ వైద్య కోర్సులను కేవలం యూనివర్సిటీలు మాత్రమే అందించాలని ఉత్తర్వులు వెలువరించింది. దీంతో 1938లో ఆ మిషన్ మెడికల్ స్కూల్‌ని “క్రిస్టియన్ మెడికల్ కాలేజ్(ఎఎఎ)” అనే పేరుతో వైద్య చట్టం ప్రకారం అప్ గ్రేడ్ చేసి మద్రాస్ యూనివర్సిటీ గుర్తింపు క్రింద 1942లో ఎంబీబీఎస్ కోర్సును ప్రారంభించారు.

**1945లో భారతీయ మొదటి ల్యాబొరేటరీ టెక్నీషియన్ ట్రైనింగ్ కోర్స్, 1946లో భారతీయ మొదటి నర్సింగ్ కాలేజ్, 1947 లో మొదటి పురుషుల నర్సింగ్ బ్యాచ్‌లను సీఎంసీ కాలేజ్‌లో ప్రారంభించబడ్డాయి. 1950 లో మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, 1969లో నర్సింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు అందించిన తొలి సంస్థగా ఖ్యాతి గాంచింది.**

క్రైస్తవ మిషనరీల సేవల్లో కలికితురాయిగా తమిళనాడు, భారతీయ వైద్య చరిత్రలో గొప్ప వైద్య సంస్థగా ఎందరో ప్రజలకు ప్రాణధారినిగా కొనసాగుతున్న ఈ వైద్యసంస్థ ప్రారంభించి 2000 నాటికి శతవసంతాలు పూర్తి చేసుకుంది.

ఈ సంస్థ యొక్క నినాదం(motto) :

- పరిచారము చేయించుకొనుటకు రాలేదు గానీ పరిచారము చేయుటకొరకు వచ్చాము...
- ప్రార్ధనా ఫలితమైన ఈ వైద్య సంస్థ సాధించిన అద్భుత విజయాలు
- ప్రపంచపు మొదటి “రికన్స్ట్రక్టివ్ లెప్రొసీ సర్జరీ”- 1948
- ఇండియాలో మొట్టమొదటి ఓపెన్ హార్ట్ సర్జరీ -1961
- ఇండియాలో మొట్టమొదటి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్-1971
- ఇండియా మొట్టమొదటి కీలు మార్పిడి-1986
- మొట్టమొదటి ఏబీవో సహిత కిడ్నీ మార్పిడి -2009

ప్రస్తుతం ఈ కాలేజ్‌లో 175 విభాగాల్లో వైద్య కోర్సులు అందుబాటులో ఉండగా, 2,600 విద్యార్థులు ప్రతిసంవత్సరం వైద్య విద్యనభ్యసిస్తూ ఉంటారు, ఏటా 100 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. 150 శాఖలు 67 వార్డులు ఉన్న ఈ వైద్యశాలకు ప్రతిరోజు 2000 ఇన్‌పేషేంట్లుగా, 8000 అవుట్ పేషేంట్లుగా వైద్య సేవలు పొందుతారు. ఈ వైద్య సంస్థ ‘అభివృద్ధి కేంద్రం’ ఎందరో ప్రముఖ వ్యక్తుల మన్ననలు అందుకుంది. అందులో **సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ డా. జాన్ స్లేక్ అమెరికా ప్రఖ్యాత సువార్తికుడు బిల్లిగ్రేహం, ఎడ్విన్ మౌంట్ బాటన్, మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, రాష్ట్రపతులు రాధాకృష్ణన్, బాబు రాజేంద్రప్రసాద్, అబ్దుల్ కలాంలు ఉన్నారు.**

డీమ్డ్ యూనివర్సిటీ హోదా లభించిన వెల్లూరు వైద్య కళాశాలకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది.

వందేళ్ల చరిత్ర గల ఈ మెడికల్ కాలేజీలోని వంద సీట్లకు దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు పోటీపడతారు. అయితే 2017లో మాత్రం కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన ఒక జవాను కుమారుడికే అడ్మిషన్ ఇచ్చారు.అలాగే సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో 62 సీట్లకుగాను ఒక్కరికి మాత్రమే ప్రవేశం కల్పించింది. వైద్య విద్యలో ప్రవేశానికి నిర్వహించిన **జాతీయస్థాయి పరీక్ష నీట్ లో మంచి ర్యాంకు సాధించిన వారిని చేర్చుకోడానికి ఈ సంస్థ ససేమిరా అంటోంది.**

దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో 180కి పైగా వైద్యశాలలను నడిపే ఈ క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో చదవడాన్ని విద్యార్థులు ఎంతో గౌరవంగా భావిస్తారు. ఈ కళాశాల ఎలాంటి ప్రభుత్వ ఆర్థిక సాయం లేకుండా పూర్తిగా ప్రపంచంలోని క్రైస్తవ స్వచ్ఛంద విరాళాలతో నడుస్తుంది. ఈ మెడికల్ కాలేజీ వార్షిక ఫీజు కేవలం రూ. 3,000 మాత్రమే. ప్రభుత్వ ఫీజుల కంటే ఇది చాలా చాలా తక్కువ. **సీఎంసీ ఏటా ప్రత్యేకంగా ప్రవేశ పరీక్షను నిర్వహించి, మతంతో సంబంధం లేకుండా మంచి మార్కులు సాధించిన వారి మెరిట్ ప్రకారం ఇంటర్వ్యూ చేస్తుంది. ఈ ఇంటర్వ్యూలో సేవాభావం కనబర్చిన విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పించడం ఈ వైద్యకళాశాల ప్రత్యేకత.** ఇందులో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులు ఆ సంస్థకు చెందిన గ్రామీణ ఆసుపత్రుల్లో కనీస వేతనంతో రెండేళ్ల పాటు తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. గ్రామీణులకు సేవ చేసి, వారి ఆదరణ పొందాలి. అలా ఉండాలంటే పేదల స్థితి గతులు తెలియాలి. మార్కులు ఎక్కువ వచ్చిన ప్రతివారికి సేవ చేయాలనే ఆలోచన ఉండదని, నీట్ ఆధారంగా ప్రవేశాలను జరపడాన్ని ఈ సంస్థ వ్యతిరేకిస్తోంది. దీంతో 2017 ఏడాది మిగతా 99 సీట్లను ఖాళీగానే ఉంచేందుకు నిర్ణయం తీసుకుంది. తమ కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులను ఎంపిక చేసుకునే హక్కు తమకు ఉందని తమ కళాశాలలో అన్నీ పారదర్శకంగా ఉంటాయని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది. ప్రతి ఏటా ఉండే 100 వైద్య సీట్లలలో 42 సీట్లను మహిళలకు కేటాయిస్తారు, సీఎంసీ వెల్లూరు ఆల్ ఇండియా ఓపెన్ ఎంబీబీఎస్ సీట్లు- 16, భారత ప్రభుత్వం ఒక అభ్యర్థిని ఎంపిక చేస్తుంది, ఆల్ ఇండియా ఓపెన్ ఎంబీబీఎస్ సీట్లలోని 20 శాతం సీట్లను ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు కేటాయిస్తారు, దీనిలోని మొత్తం స్పాన్సర్డ్ సీట్లు 84.

మిషనరీలు అంటే బ్రిటీష్ (విదేశీయులని)వారని వారు మతమార్పిడి కోసం మాత్రమే వచ్చారని క్రైస్తవ్యం పై విషం చిమ్ముతున్న వారు క్రైస్తవ మిషనరీల నిరాడంబరమైన సేవ పరిచర్యలపై కనువిప్పు కలగాలని ఉద్దేశ్యంతో దీన్ని ప్రచురిస్తున్నాం..

- ఖాన్

## తానా 2019కి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి ముఖ్య అతిథిగా ఆహ్వానం



**న్యూఢిల్లీ :** ఈ సంవత్సరం జూలై నెలలో అమెరికాలో జరుపతలపెట్టిన 22 వ తానా “ ఉత్తర అమెరికా తెలుగు సంఘం” మహా సమ్మేళణానికి భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈమేరకు తానా ఆహ్వాన పత్రాన్ని తానా పాలకవర్గ ప్రతినిధి ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వయం గా అందజేశారు. జూలై 4 నుంచి జూలై 6 వరకు ఈ 22 వ తానా ద్వైవార్షిక సమ్మేళనం అమెరికాలోని వాషింగ్టన్ డి.సి మాహానగరంలో జరపటానికి నిర్ణయించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ మహాసమ్మేళణానికి ముఖ్య అతిథిగా హాజరవటానికి అంగీకరించినందుకు ఉపరాష్ట్రపతికి ధన్యవాదాలు తెలుపుతూ, గత అయిదు దశాబ్దాలుగా మాతృభూమి సమగ్రాభివృద్ధికి విశేషకృషిచేస్తున్న వెంకయ్య నాయుడుగారు తెలుగు వారందరికి గర్వకారణమని ఆ ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు. ఈ సమావేశాలలో పాల్గొంటున్న యువతరానికి దిశానిర్దేశం చేసి, వారిలో నిద్రాణమై ఉన్న సేవాతత్పరతను మేల్కొలపటం ద్వారా వారిని మాతృభూమికి వారివంతు సహాయ సహకారాలందిచేలా చైతన్యపరుస్తూ కర్తవ్యోన్ముఖులను గావించాలని విజ్ఞప్తి చేశారు. తానా గత 42 సంవత్సరాలుగా ప్రవాస తెలుగు వారందరికి సామాజిక, సాంస్కృతిక, విద్యా పరంగా తొడ్పాటునందిస్తూ పలు సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తూ వస్తోందని పేర్కొన్నారు. “ఐక్యత- నైపుణ్యం -పురోగమ నం” అనే నానుడే ముఖ్యోద్దేశంతో జరుపతలపెట్టిన ఈ మహా సమ్మేళనంలో శాస్త్ర, సాంకేతిక, విద్యా, వ్యాపార, సినీ, రాజకీయ, ఆధ్యాత్మిక, కళా రంగాలలో నిష్ణాతులైన, పేరు ప్రఖ్యాతులున్న ప్రముఖులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com